# BLUE PRINT

## I PUC TELUGU 2021-22

| క్రమ సంఖ్య | Blue Print | | Knowledge | | | | | | Comprehension | | | | | | Expression | | | | | | Appreciation | | | | | | Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పద్య భాగము | | 1 | 2 | 3 | 4 | 5 | 10 | 1 | 2 | 3 | 4 | 5 | 10 | 1 | 2 | 3 | 4 | 5 | 10 | 1 | 2 | 3 | 4 | 5 | 10 | |
| 1. | ఏకలవ్యుడు | | 2 | | | 1 | | | | | | | 1 | | | | | | | | | | | | | | 11 |
| 2. | కన్యక | | 1 | | | | | | | | | | | | | | 1 | | | | | | | | | | 04 |
| 3. | గజేంద్రమోక్షం | | 2 | | | 1 | | | | | | | 1 | | | | | | | | | | | | | | 11 |
| 4. | హనుమంత్సందేశము | | 1 | | 1 | | | | | | | 1 | 1 | | | | | | | | | | | | | | 13 |
| 5. | కుంతీకుమారి | | 1 | | | | 1 | | | | 1 | | | | | | | 1 | | | | | | | | | 13 |
| 6. | గోదావరి | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | | 1 | | 05 |
| | గద్య భాగము | | | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| 7. | బుద్ధిబలం | | 2 | | | 1 | | | | | | | | | | | | | | | 1 | | | | | | 07 |
| 8. | బసవేశ్వరుడు | | 1 | | | | | | | | | 1 | | | | | | | | | | | 1 | | | | 08 |
| 9. | సౌరశక్తి | | 1 | | | | | | | | | | | | | | | | | | | | | 1 | | | 05 |
| 10. | వివేకానంద సందేశం | | 2 | | | | | | | | | | | | 1 | | | 1 | | | | | | | | | 07 |
| 11. | ఎర్రనగారి సావిత్రి | | 1 | | | 1 | | | | | | | | | | | 1 | | | | | | | | | | 08 |
| 12. | త్యాగరాజు | | 1 | | | | | | | | | | | | | | | | | | | | 1 | | | | 04 |
| 13. | వ్యాకరణము | | | 2 | | | 1 | | | 1 | | | 1 | | | 2 | | | | | | 2 | | | | | 24 |
| 14. | వ్యాసాలు | | | | | | | 1 | | | | | | 1 | | | | | | 1 | | | | | | | 30 |
| 15. | సొంతవాక్యాలు | | | 1 | | | | | | 1 | | | | | | 1 | | | | | | 1 | | | | | 08 |
| 16. | లేఖలు | | | | | | | | | | | | | | | | | | 1 | | | | | | 1 | | 10 |
| 17. | అపరిచిత గద్యం | | | | | | | | 05 | | | | | | | | | | | | | | | | | | 05 |
| | | | 16 | 06 | 03 | 16 | 10 | 10 | 05 | 04 | 03 | 08 | 20 | 10 | 01 | 06 | 06 | 08 | 05 | 10 | 01 | 06 | 06 | 08 | 05 | 00 | 173 |

## I PUC TELUGU MODEL QUESTION PAPER (FOR THE YEAR 2021-22)

**Time: 3:15 hrs** **Subject: TELUGU** **Marks: 100**

**I. క్రిందివానిలో ఐదింటికి ఒక్కొక్క వాక్యములో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

1. నన్నయ ఏకాలమువాడు?
2. పార్థుడు అనగా ఎవరు?
3. కన్యక ఎవరిని పూజించడానికి కోవెలకు వెళ్ళింది?
4. పోతనగారి బిరుదమేమి?
5. మొసలిని విష్ణువు దేనితో చంపాడు?
6. ఆంజనేయుని తల్లి ఎవరు?
7. కుంతి బిడ్డను ఏనదిలో వదిలింది?
8. గోదావరి దేనితో హస్తాలు కలిపింది?

**II. క్రిందివానిలో ఐదింటికి ఒక్కొక్క వాక్యములో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

9. శశము అనగా నేమి?
10. అడవికి రాజ ఎవరు?
11. బసవేశ్వరుని తల్లిదండ్రులెవరు?
12. సూర్యుని శక్తిలోని ఎన్నోవంతు భూమిని చేరుతుంది?
13. స్వామివివేకానందుని అసలు పేరేమి?
14. విజయసాధనకు ఏవి అత్యవసరాలు?
15. సావిత్రి భర్త ఎవరు?
16. త్యాగయ్య గురువు ఎవరు?

**III. క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగయు లేకుండా పూరించండి.** **1 × 5 = 5**

17. ఎవ్వనిచే జనించు .......................... శరణంబువేడెదన్.
18. పున్నమ చందమామ సరిపోయెడి .......................... నాకు దక్కునే.

**IV. క్రింది పద్యాలలో ఒకదానికి భావము రాయండి.** **1 × 5 = 5**

19. తేజిత బాణహస్తు దృఢదీర్ఘమలీమస కృష్ణదేహు గ్ర
స్నాజీన వస్తునస్త్రవిషయాప్త విషాదు నిషాదు జూచియా
రాజకుమారులందరు బరస్పర వక్త్రవిలోకన క్రియా
వ్యాజమునం దదీక్షణ నివారితులై రతిమత్సరంబుననే.

20. జనకుని భంగి రామనృపచంద్రుని నన్నును దల్లిమారుగా
గని గొలువంగ నేర్చుగుణగణ్యుని లక్ష్మణు నీతిపారగున్
వినదగరాని పల్కులవివేకముచేతను బల్కినట్టి యా
వినుతమహాఫలం బనుభవించితి నంచును జాటి చెప్పుమా!

**V. క్రిందివానిలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

21. ఏకలవ్యుడు పరీతిగా అస్త్రవిద్యలన్నీ నేర్చుకున్నాడు?
22. గజేంద్రుడు విష్ణువును ప్రార్థించిన విధమెట్టిది?
23. సీత తన సందేహాన్ని హనుమంతునితో ఎలాచెప్పింది?
24. గంగలో బిడ్డను వదలడానికి ముందు కుంతి ఏమని దుఃఖించింది?
25. గోదావరి పరవళ్ళను కవి ఏ విధంగావర్ణించాడు?

**VI. క్రిందివానిలో మూడింటికి సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

26. శశము సింహాన్ని ఏ విధంగా చంపింది?
27. బసవేశ్వరుని బాల్యజీవితము ఎట్లుండెను?
28. భూమిపై ప్రాణుల మనుగడకు సూర్యుడే ఆధారం, ఎలా?
29. సావిత్రి గొప్పదనాన్ని తెలియజేయండి?
30. ఉన్నత స్థితి చేరుకోవడానికి వివేకానందుడిచ్చిన సలహాలను వివరించండి?

**VII. ఈ క్రిందివానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

31. పట్నమేలే రాజు అయితే రాజునేలేదైవముండడో!
32. చుక్కలు తలపువ్వులుగా
33. అడుంగటెన్ కుంతి సౌభాగ్యముల్.

**VIII. ఈ క్రిందివానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

34. త్రికరణ శుద్ధి గలవాడే గొప్పవాడు.
35. నీవెరుగని ధర్మమేదీ లేదు.
36. అయితే ఆడబ్బును దేవుడే కాపాడు కుంటాడు.

**IX. ఈ క్రిందివానిలో నాల్గింటికి విడదీసి సంధిపేరు సూత్రం రాయండి.** **4 × 2 = 8**

37. కరమెత్తి
38. అక్కోమలి
39. ఏమిసేతు
40. స్వారియొనర్చిన
41. చిట్టడవి
42. అయ్యయ్యో

**X. గణవిభజనచేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమెం తెల్పండి.** **1 × 5 = 5**

43. "పొత్తులలోని బిడ్డనికి పుట్టియు పుట్టకముందె యెవ్వరో"

**XI. ఇందులోని అలంకారమును వివరించండి.** **1 × 5 = 5**

44. "గలడు గలండెనెడువాడు గలడోలేడో"

**XII.** **క్రిందివానిలో రెండింటిని సొంత వాక్యలతో రాయండి.** **2 × 3 = 6**

45. ఈడుజోడు
46. ఉడుతాభక్తి
47. కంటికిరెప్పలాగ
48. పిట్టకొంచెము – కూతఘనము.

**XIII.** **క్రిందివానిలో ఒకదానిని గూర్చి లేఖ రాయండి** **1 × 5 = 5**

49. సెలవు మంజూరుకోసం కళాశాల అధ్యక్షులకు లేఖ.
50. డబ్బుకోసం తండ్రిగారికి లేఖ.

**XIV.** **క్రిందివానిలో ఒకదానిని గూర్చివ్యాసము రాయండి.** **1 × 10 = 10**

51. నిరుద్యోగ సమస్య
52. అవినీతి నిర్మూలన
53. మద్యపాన నిషేధము.

**XV1.** **ఈ గద్యాన్ని చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

శంతనుడు హస్తినాపుర రాజ. అతని కొడుకే గాంగేయుడు. శంతనుడు దాశరాజు కూతురైన సత్యవతిని ప్రేమిస్తాడు. తండ్రికోరిక తీర్చేందుకై జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటానని సత్యవతి కుమారునికే రాజ్యం అప్పగిస్తానని ప్రతిజ్ఞచేసి 'భీష్ముడైనాడు' గాంగేయుడు. సత్యవతి శంతనులకు చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు అనే కొడుకులు కలిగారు చిత్రాంగదుడు చనిపోయిన తరువాత విచిత్రవీర్యుడు రాజవుతాడు. ఆపై అతడు కూడా చనిపోతాడు. అంబ, అంబాలిక ఆతని భార్యలు. వారిద్దరికి సంతానం లేదు. సత్యవతి వ్యాసుణ్ణి తలచుకోగా అతడు ప్రత్యక్షయవుతాడు. కురువంశాన్ని నిలచెట్టమని సత్యవతి కోరుతుంది. వ్యాసుడు అంగీకరిస్తాడు.

54. శంతనుని కొడుకెవరు?
55. గాంగేయునికి గలమరొక పేరేమి?
56. అంబ, అంబాలిక ఎవరి భార్యలు?
57. సత్యవతి ఎవరిని తలచుకొన్నది?
58. సత్యవతి ఎవరి కుమార్తె?

* * * *